


# నవభూమి హైదరాబాద్

07 మార్చి ,2025 శుక్రవారం | పేజిలు:7

www.epaper.navabhoomi.in


## వర్గీకరణ, రిజర్వేషన్ల పెంపుదలకు

# కేబినెట్ ఆమోదం



- స్థానికంతోపాటు విద్య, ఉద్యోగాల్లోనూ బీసీలకు 42%
- రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో మూడు బిల్లులు
- ఓఆర్ఆర్ నుంచి ఆర్ఆర్ఆర్ వరకూ ఫ్యూచర్ సిటీ
- 30 వేల ఎకరాల్లో అభివృద్ధి.. 'ఫ్యూచర్ సిటీ
- టీటీడీ తరహాలోనే యాదగిరిగుట్టకూ ట్రస్టు బోర్డు
- 10,954 గ్రామ పాలన అధికారుల నియామకం
- తెలంగాణకు పర్యాటక పాలసీ.. ఐదేళ్లకు ఆమోదం
- కొత్త రెవెన్యూ డివిజన్లు, మండలాలకు 361 పోస్టులు
- రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో కీలక నిర్ణయాలు

**హైదరాబాద్-నవభూమిబ్యూరో:** షెడ్యూల్డు కులాల (ఎస్సీ) వర్గీకరణ, బీసీ రిజర్వేషన్లపై చట్టాలను రూపొందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. వివిధ సర్వేలు, కమిషన్ల నివేదికలు, మేధావులు, కుల సంఘాల అభిప్రాయాల ఆధారంగా విస్తృత కసరత్తు చేసి, చట్టాల రూపకల్పనకు మార్గాన్ని సుగమం చేసింది. ఈ మేరకు మూడు ముసాయిదా బిల్లులకు రాష్ట్ర మంత్రివర్గ సమావేశం ఆమోదం తెలిపింది. ఎస్సీ వర్గీకరణ ముసాయిదా బిల్లుతోపాటు బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతంబీ విద్య, ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్ల కల్పనకు సంబంధించి రెండు ముసాయిదా బిల్లులకు ఆమోద ముద్ర వేసింది. వీటిని రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో ప్రవేశపెట్టి, ఆమోదించాలని నిర్ణయించింది. లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన విషయంలో దక్షిణాది రాష్ట్రాలు.. ముఖ్యంగా తెలంగాణకు అన్యాయం జరగకుండా కేంద్రానికి తమ వాణిని వినిపించాలని తీర్మానించింది. ఇందుకు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మాజీ మంత్రి జానారెడ్డి ఆధ్వర్యంలో అఖిలపక్ష సమావేశాన్ని నిర్వహించనుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన గురువారం సచివాలయంలో రాష్ట్ర మంత్రివర్గ సమావేశంజరిగింది. మధ్యాహ్నం 3 గంటలకు ప్రారంభమైన సమావేశం రాత్రి 9 గంటల వరకూ ఆరు గంటలపాటు సుదీర్ఘంగా కొనసాగింది. అనంతరం రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ క్యాబినెట్ నిర్ణయాలను విలేకరులకు వెల్లడించారు.

**ఎస్సీ వర్గీకరణపై ముసాయిదా బిల్లు**

"ఎస్సీ వర్గీకరణకు దశాబ్దాలుగా పోరాటాలు జరిగాయి. సుప్రీం కోర్టు తీర్పునిచ్చిన కొన్ని గంటల్లోనే.. దానిని తమ ఇందిరమ్మ ప్రభుత్వం తూ.చా. తప్పకుండా అమలు చేస్తుందని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారు. అన్న మాట ప్రకారం.. జస్టిస్ షమీమ్ అక్తర్ ఆధ్వర్యంలో ఏక సభ్య కమిషన్ వేశారు. ఆయన ఇచ్చిన నివేదికను ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టి చర్చించింది. కమిషన్ సిఫారసులను పునఃపరిశీలన చేయాలంటూ వివిధ వర్గాల నుంచి 71 విజ్ఞప్తులు వచ్చాయి. వాటిని పరిశీలించాలంటూ మళ్లీ షమీమ్ అక్తర్ కమిషన్‌కు ఇవ్వడం జరిగింది. భవిష్యత్తులో ఎలాంటి న్యాయపరమైన చిక్కులు రాకుండా ఉండడానికి, మొక్కుబడిగా చేశారన్న ఇబ్బంది రాకుండా ఉండడానికి మళ్లీ కమిషన్‌కు అప్పగించాం. వీటిని పరిశీలించిన కమిషన్.. ప్రభుత్వానికి మరోసారి నివేదిక ఇచ్చింది. దాని ఆధారంగా ముసాయిదా బిల్లును రూపొందించాం" అని పొంగులేటి వివరించారు. దీనిని రాబోయే అసెంబ్లీ సమావేశంలో ప్రవేశపెట్టి, చట్ట రూపంలో తీసుకురావాలని క్యాబినెట్‌లో నిర్ణయించడం జరిగిందని తెలిపారు. బీసీ రిజర్వేషన్లపై కుల గణన సర్వే, బలహీన వర్గాల సంఘాలు, మేధావుల సలహాలపై క్యాబినెట్‌లో చర్చించామని, ఈ వివరాలతో రాబోయే శాసన సభ సమావేశాల్లో బిల్లులను ప్రవేశపెట్టనున్నామని వెల్లడించారు. గత శాసన సభలో (2017) 37 శాతంతో పెట్టినబిల్లును వాపసు చేయాలని నిర్ణయించామని తెలిపారు.

**'ఫ్యూచర్ సిటీ డెవల్‌పమెంట్ అథారిటీ (ఎఫ్‌సీడీఏ)' ఏర్పాటు**

ఓఆర్ఆర్ నుంచి ఆర్ఆర్ఆర్ వరకూ 'ఫ్యూచర్ సిటీ'గా ప్రకటించడం జరిగిందని, ఈ ప్రాంతంలోని ఏడు మండలాలు, 56 గ్రామాలను కలిపి 'ఫ్యూచర్ సిటీ డెవల్‌పమెంట్ అథారిటీ (ఎఫ్‌సీడీఏ)'గా ఏర్పాటు చేస్తూ క్యాబినెట్ నిర్ణయించిందని మంత్రి పొంగులేటి తెలిపారు. నాగార్జున సాగర్ హైవే నుంచి శ్రీశైలం హైవే మధ్యలో ఉన్న దాదాపు 30 వేల ఎకరాల్లో ఫ్యూచర్ సిటీని అభివృద్ధి చేయాలని నిర్ణయించామన్నారు. "ఈ 56 గ్రామాలతోపాటు ఇదివరకు హెచ్ఎండీఏ పరిధిలో ఉన్న 36 గ్రామాలను ఎఫ్‌సీడీఏకు బదిలీ చేయడం జరిగింది. దీనికి 90 పోస్టులను మంజూరు చేస్తూ క్యాబినెట్ ఆమోదించింది. హెచ్ఎండీఏ పరిధిని రీజినల్ రింగు రోడ్డు దాటి 2 కిలోమీటర్ల బఫర్ జోన్ వరకు విస్తరించడం జరిగింది. అంటే... 11 జిల్లాలు, 104 మండలాలు, 1,355 గ్రామ పంచాయతీలు హెచ్ఎండీఏ పరిధిలో ఉంటాయి. మరో 332 రెవెన్యూ గ్రామాలు హెచ్ఎండీఏ పరిధిలోకి రాబోతున్నాయి" అని వివరించారు.

**మహిళా గ్రూపుల్లో సభ్యుల అర్హత వయసు పెంపు**

కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలన్న చిత్తశుద్ధితో ఇందిరా మహిళా శక్తి మిషన్ కింద 'ఇందిరా మహిళా శక్తి పాలసీ-2025'ని క్యాబినెట్ ఆమోదించిందని మంత్రి పొంగులేటి తెలిపారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో మహిళలకు ఎలాంటి భద్రత, సహాయాన్ని అందించారో అదే మాదిరిగా ఇప్పుడు వారి అభివృద్ధి కోసం పాలసీని తెస్తున్నామన్నారు. "గతంలో గ్రామీణ ప్రాంత మహిళా సంఘాలను సెర్ప్ కింద, పట్టణ ప్రాంత మహిళా సంఘాలను మెప్మా కింద పెట్టారు. ఇకపై రాష్ట్రంలో ఈ మహిళా సంఘాలన్నీ ఒకే గొడుగు కింద ఉండాలని నిర్ణయించడం జరిగింది. ఇందిరా మహిళా శక్తి గ్రూపుల్లో గతంలో 60 ఏళ్లకే సభ్యులకు రిటైర్మెంట్ ఉండేది. దీనిని 65 సంవత్సరాలకు పొడిగించాం. గతంలో 18 ఏళ్లు నిండినవారికే సభ్యులుగా చేరే అవకాశం ఉండేది. ఇప్పుడు దీనిని 15 ఏళ్లకు కుదించాం. అంటే... 15 ఏళ్ల నుంచి 65 ఏళ్ల మధ్య వయసువారు మహిళా శక్తి గ్రూపుల్లో సభ్యులుగా ఉండొచ్చు" అని వివరించారు.

"కేంద్ర ప్రభుత్వం దురాలోచనతో లోక్‌సభ నియోజక వర్గాలను పునర్విభజన చేయాలని అనుకుంటోంది. ఉత్తరం, దక్షిణం అనే భావనతో దక్షిణాదికి నష్టం చేయాలని యోచిస్తోంది. కేంద్ర ప్రభుత్వ ఆలోచనపై చర్చించాలని, పునర్విభజనను పక్కాగా చేపట్టాలన్న డిమాండ్‌తో అఖిలపక్ష సమావేశాన్ని నిర్వహించాలని నిర్ణయించామన్నారు.,

## భానుగా నర్మదా మల్లికార్జున్‌కు

# కంటోన్మెంట్‌లో చోటు

- కంటోన్మెంట్ బోర్డ్ సివిల్ నామినేటర్ సభ్యురాలిగా నియామకం
- ఫలించిన మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యుడు ఈటల రాజేందర్ ప్రయత్నం
- బిజెపిలో ఉత్కంఠ భరితంగా మారుతున్న రాజకీయం
- భానుక నర్మద మల్లికార్జున్‌కు కంటోన్మెంట్ బిజెపి నేత శుభాకాంక్షలు






**కంటోన్మెంట్ నవభూమి ప్రతినిధి ,మార్చ్ 6 :** సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డ్ నామినేటర్ సభ్యురాలుగా మాజీ వైస్ చైర్మన్ శ్రీమతి భానుకా నర్మద మల్లికార్జున్ నియమితులయ్యారు. గురువారం కేంద్ర రక్షణ శాఖ నుండి ఈ మేరకు ఉత్తర్వులు వెలువడినట్లు కంటోన్మెంట్ బోర్డ్ ఎగ్జిక్యూటివ్ అధికారి మధుకర్ డి నాయక్ ప్రకటించారు. దీంతో కంటోన్మెంట్లో రాజకీయం ఉత్కంఠంగా మారింది . బిజెపిలో ఆధిపత్య పోరు ప్రారంభమైంది . మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ రికమండేషన్ మేరకు భాను కా నర్మద మల్లికార్జున్ సివిల్ నామినేటెడ్ సభ్యురాలుగా నియమిస్తూ కేంద్ర రక్షణ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. గత నాలుగు సంవత్సరాలుగా కంటోన్మెంట్ బోర్డ్ సివిల్ నామినేటెడ్ సభ్యుడిగా మాజీ కంటోన్మెంట్ వైస్ చైర్మన్ జె రామకృష్ణ కేంద్ర మంత్రి జి కిషన్ రెడ్డి ప్రోత్సాహంతో కొనసాగారు . దేశంలోనే 62 కంటోన్మెంట్లలో సికింద్రాబాద్ కంటోన్మెంట్ అతిపెద్దది ఒకవైపు సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డును హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ లో విలీనం చేయాలని గత ఐదు సంవత్సరాలుగా కార్యచరణ జరుగుతుంది దీని కారణంగానే కంటోన్మెంట్ బోర్డ్ పాలకమండలి ఎన్నికలను నిర్వహించకుండా నామినేటి సభ్యులను నియమిస్తూ పరిపాలన కొనసాగిస్తుంది. కంటోన్మెంట్ బోర్డ్ పూర్తిస్థాయిలో 2015 న 8 వార్డులకు గాను ఎన్నికలు నిర్వహించారు వారి కాల పరిమితి 2020 న ముగిసింది ఆరు మాసాలకు ఒకసారి చొప్పున వారి పదవి కాలనీ పొడిగించారు 2021 ఫిబ్రవరి తో కంటోన్మెంట్ బోర్డ్ ప్రజలు చేత ఎన్నుకోబడ్డ పాలకమండలి కాల పరిమితి ముగిసింది . అప్పటినుండి కంటోన్మెంట్ మాజీ వైస్ చైర్మన్ జె రామకృష్ణ ను బిజెపి నాయకత్వం గత నాలుగు సంవత్సరాలుగా ఆరు మాసాలకు ఒకసారి పదవీకాలం పొడిగిస్తూ వచ్చింది. ఇటీవల కాలంలో మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యునిగా ఎన్నికైన ఈటెల రాజేందర్ కొత్త వారికి అవకాశం ఇవ్వాలని ప్రయత్నంలో భాగంగా కంటోన్మెంట్ బోర్డ్ సివిల్ నామినేటెడ్ సభ్యులుగా మాజీ బోర్డు వైస్ చైర్మన్ భానుక నర్మదను నియమించారు. భాను కా నర్మద మల్లికార్జున్ నియమాకంపట్ల పెద్ద ఎత్తున హర్షద్వారాలు వ్యక్తం అవుతున్నాయి . 2014 లో జరిగిన కంటోన్మెంట్ బోర్డ్ ఎన్నికల్లో భానుక నర్మద ఆరో వార్డు నుండి గెలిచారు . మొదట జంపన ప్రతాప్ మూడవ వాడి నుండి గెలిచి వైస్ చైర్మన్ కాగా సంవత్సరకాలం దాటిన తర్వాత ఆయన పై అసమ్మతి వ్యక్తం కావడంతో మాజీ మంత్రి సర్వే సత్యనారాయణ సహకారంతో మొదటిసారి భానుక నర్మద మల్లికార్జున్ వైస్ చైర్మన్గా బాధ్యతలు నిర్వహించారు . ఆ తర్వాత జరిగిన ఎన్నికల్లో ఓటమి పాలయ్యారు. తర్వాత బిజెపిలో చేరి ముఖ్య నాయకురాలుగా పనిచేస్తున్నారు వారు చేసిన సేవలను గుర్తించిన ఈటల రాజేందర్ కంటోన్మెంట్ సివిల్ నామినేటెడ్ సభ్యురాలుగా భాను కా నర్మదా మల్లికార్జున్ అవకాశం కల్పించారు.

## భారీగా ఐఏఎస్, ఐపీఎస్‌ల బదిలీలు!?

# లిటిల్ కిడ్జ్ కేర్ సెంటర్‌ను ప్రారంభించినబిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి వివేకానంద్





**కుత్బుల్లాపూర్ - మార్చి 6:(నవభూమి ప్రతినిధి)** పద్మా నగర్ ఫేస్ –2 రింగ్ రోడ్డు వద్ద డాక్టర్ శ్రావణి ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన లిటిల్ కిడ్స్ కేర్ సెంటర్" ను బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ గారు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కెఎం.గౌరిష్, మాజీ కౌన్సిలర్ సూర్య ప్రభ, డివిజన్ అధ్యక్షులు దేవరకొండ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి సత్తి రెడ్డి, నాయకులు సుధాకర్ గౌడ్, సురేందర్ రెడ్డి, రమణా రెడ్డి, మధు తదితరులు పాల్గొన్నారు.

# మజీద్ గాలిబ్ నవాజ్ కమిటీతో రావుల శేషగిరి



**నవభూమి/కుత్బుల్లాపూర్,-** ఎల్లమ్మబడ్డ మజీద్ ఈ గారిబ్ నవాజ్ కమిటీ మెంబర్లతో బిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి,

# సీసీ రోడ్డు పనులు పరిశీలించిన కార్పొరేటర్ జగన్



**కుత్బుల్లాపూర్ - మార్చి 6:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని శివనగర్ లో సమస్యలపై పాదయాత్ర నిర్వహించి అనంతరం జిహెచ్ఎంసి నిధులతో వేసే సీసీ రోడ్డు పనులను ఈరోజు స్థానిక కార్పొరేటర్ కొలుకుల జగన్ పరిశీలించినారు. అనంతరం కార్పొరేటర్ గారు మాట్లాడుతూ కాంట్రాక్టర్లను నాణ్యత ప్రమాణాలు పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో శివానగర్ అధ్యక్షులు నాగరాజు, డాక్టర్. విట్టల్, ఆజం, భాస్కర్ రెడ్డి, శ్రీధర్ గౌడ్, అజర్, ధర్మారావు, రాజు, కయ్యుం, సంపత్ రెడ్డి, వర్క్ ఇన్స్పెక్టర్ రవీందర్, తదితరులు పాల్గొన్నారు

# మహిళలు అన్ని రంగాల్లో ముందుకు రావాలి

■ **సీనియర్ నాయకురాలు లావణ్య**





**అల్వాల్, నవభూమి ప్రతినిధి , మార్చ్ 6:** మహిళలు సమాజంలో పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో రాణించడానికి కృషి అల్వాల్ సీనియర్ నాయకురాలు పిలుపునిచ్చారు . గురువారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమం అల్వాల్ లోని ఆమె నివాసంలో ఏర్పాటుచేసిన కార్యక్రమములో మాట్లాడారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఏ బ్లాక్ అధ్యక్షుడు జన్మ అశోక్ రెడ్డి సి ఎల్ యాదగిరి రాజసింహారెడ్డి నాగేశ్వరరావు బలవంత రెడ్డి పాల్గొన్నారు వారు మహిళా శక్తి గురించి మాట్లాడుతూ పురుషులతో సమానంగా దేని లో తక్కువ కాదని అన్ని రంగాలలో అభివృద్ధి సాధించ గలుగుచున్నామని తెలియ చేశారు ఈ సందర్భంగా మహిళా శక్తి గురించి కొన్ని విషయాలు మీతో పంచుకొనుచున్నాను ముఖ్యంగా మనందరికీ తెలిసిన సామెత ఎక్కడ స్త్రీలు పూజింపబడుతా రో అక్కడ దేవతలు ఉంటారు అని అంటారు కానీ నేటి సమాజంలో మనం చూస్తున్న మన స్త్రీల సమాజంపై జరుగుతున్నటువంటి అఘాయిత్యాలు ఘోరమైన సంఘటన చూచినప్పుడు మనకెంతో ఆందోళన కలుగుచున్నదని ఆందోళన వ్యక్తం చేశారు . నేటి మన సమాజంలో సగభాగమైన మహిళా శక్తి వికాసమే మన అభివృద్ధికి మూలం ఇదే నినాదంతో మనం అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుపుకుంటున్నాం సమాజంలో స్త్రీలు తమ సొంత శక్తితో అభివృద్ధి చెంది తమకున్న ఆత్మ గౌరవంతో సమాజంలో అన్ని రంగాల్లో అభివృద్ధి చెందినాడే మన దేశ ప్రగతి ముందుకు సాగిపోగలదని చెప్పారు. విద్య వైద్య వ్యాపారం క్రీడలు బ్యాంకింగ్ టెక్నాలజీ రాజకీయాల్లో మొదలగు రంగాలలో అంతర్జాతీయ స్థాయిలో ఎదిగిన నాడే నిజమైన అభివృద్ధి సాధించగలుగుతాము పురుషులతో సమానంగా తామేమి తక్కువ కాదని అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిన నాడే మనమెంతో పురోగతి సాధించగలమని వివరించారు. మహిళలు కేవలం ఇంటికి పరిమితం కాకుండా సమాజంలోనికి వచ్చి అన్ని రంగాలలో అభివృద్ధి సాధించాలని నా ఆకాంక్ష దీనికి మన సమాజంలో ఉన్న మహిళలందరూ కూడా అభివృద్ధి వైపు ముందుకు రావాలని కోరుకుంటున్నాని చెప్పారు. ప్రత్యేకంగా మన నియోజకవర్గంలో ఉన్న ప్రతి మహిళ తన శక్తితో అభివృద్ధి చెంది మన దేశ ప్రగతిలో పాలు పొందాలని నా మనవి అందుకు మన రథసారథులైన ఇందిరా గాంధీ గారు సోనియా గాంధీ ఎంతో ఆదర్శం వారి ఆదర్శాలను పాటించి మన దేశ అభివృద్ధిలో తోడ్పడాలని కోరారు.

కార్యక్రమంలో సీనియర్ నాయకురాలు లావణ్య కామేశ్వరి పద్మ విమల దేవి విజయ నిర్మల కవిత రమాదేవి కిట్టి పార్టీ సభ్యులు పాల్గొన్నారు

# తెలంగాణలో దూసుకుపోతున్న కమలం

■ **నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు భిక్ష పతియాదవ్**



**కుత్బుల్లాపూర్ - మార్చి 6:(నవభూమి ప్రతినిధి)** తెలంగాణలో బిజెపి ఎక్కడ ఉంది అనే వాళ్లకి కర్రు కాచి వాత పెట్టిన ఓటర్లు తెలంగాణ శాసన మండలకి జరిగిన పట్టభద్రుల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ లో భారతీయ జనతా పార్టీ అభ్యర్థులైన మల్కా కొమురయ్య మరియు చిన్న మైల్ అంజిరెడ్డి ఉత్తర తెలంగాణలోని రెండు కీలక ఎమ్మెల్సీ గెలిసి రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ ప్రత్యామ్న రాజకీయ శక్తిగా ఎదిగిందని చాటిచెప్పారు బూటకపు ఉచిత హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఒక సంవత్సర కాలంలోనే ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిందని ఓడిపోతే ఈవీఎంల పైన విశ్వాసం లేదని ప్రకటించే కుహన రాజకీయవాదులు బ్యాలెట్ పద్ధతిలో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ అభ్యర్థుల విజయం కాంగ్రెస్ ప్రభుత్వం పాలన పైన ప్రజలలో నమ్మకాన్ని కోల్పోవడమేనని కాంగ్రెస్ మరియు బిఆర్ఎస్ పార్టీలలో డబ్బుల కట్టలతో పనిచేసే రాజకీయ నాయకులు ఉంటే భారతీయ జనతా పార్టీలో దేశం కోసం, ధర్మం కోసం సిద్ధాంతం కోసం పనిచేసే కాషాయ జండా కార్యకర్తలు ఉన్నారని రాబోయే రోజుల్లో జరిగే కార్పొరేషన్ మరియు స్థానిక సంస్థలకు సంబంధించిన ఏ ఎన్నికల్లో నైనా భారతీయ జనతా పార్టీ కాషాయ జెండాను ప్రతి ఊళ్లో ఎగరవేయడమే లక్ష్యంగా భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు పనిచేస్తున్నారని దేశంలోని నరేంద్ర మోడీ నాయకత్వాన్ని దేశ ప్రజలందరూ ఆమోదిస్తున్నారని అలాగే నిజాంపేట కార్పొరేషన్ లో కూడా కాషాయ జెండా ఎగరడం ఖాయమని నిజాంపేట బిజెపి అధ్యక్షుడు బిక్షపతి యాదవ్ ధీమా వ్యక్తంచేశారు

# స్వయం ఉపాధి ద్వారా పది మందికి ఉపాధి అభినందనీయం

■ **బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు**





**కూకట్‌పల్లి, మార్చి 06, (నవభూమి ప్రతినిధి) :** స్వయం ఉపాధి ద్వారా పది మందికి ఉపాధి అందించడం అభినందనీయమని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు అన్నారు. బాలానగర్ డివిజన్ కు చెందిన సీనియర్ బీజేపీ నాయకుడు, జిల్లా కార్యవర్గ సభ్యులు రాజేంద్ర కృష్ణ ఏర్పాటు చేసిన గోకుల్ పాల కేంద్రాన్ని గురువారం బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వయం ఉపాధి ఎంచుకున్న రాజేంద్ర కృష్ణను అభినందించి, కష్టమర్లకు కల్తీ లేని పాలను అందిద్దామన్న మంచి ఉద్దేశంతో, రాజేందర్ కృష్ణ మొదలుపెట్టిన ఈ పాల కేంద్రం లోని సేవలను కాలనీ ప్రజలు అందరూ ఉపయోగించుకోవాలన్నారు. రాజేంద్ర కృష్ణ వ్యాపారానికి సహకరించి అభివృద్ధి పరచాలన్నారు. అనంతరం వడ్డేపల్లి రాజేశ్వరరావు ని రాజేంద్ర కృష్ణ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు శంకర్ రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సురేందర్ రెడ్డి, డివిజన్ సీనియర్ నాయకులు రమేష్, లక్ష్మణ్, శ్రీశైలం, డివిజన్ అధ్యక్షులు డాక్టర్ కిరణ్ కుమార్, మహిళా మోర్చా నాయకులు శివరంజని, వాణి నాయుడు, రూప, డివిజన్ నాయకులు నరేందర్ గౌడ్, పాశం శ్రీనివాస్, సిద్ధు, గణేష్ ,సమంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వెంకటేశ్వర స్వామి వారి 14వ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాలు





**కుత్బుల్లాపూర్- మార్చి 6:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం 132 జీడిమెట్ల డివిజన్ పరిధి గాయత్రి నగర్గోగోదావరి హెూమ్సో శ్రీ వెంకటేశ్వర స్వామి వారి 14వ వార్షికోత్సవ సందర్భంగా దేవాలయ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు విచ్చేసి స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి. ఈ కార్యక్రమం లో కాలనీ అధ్యక్షులు మాధవరెడ్డి, డివిజన్ అధ్యక్షులు జోగినరాజు, చంద్రారెడ్డి, కృష్ణ,ప్రతాప్, చిత్తారి, పాపయ్యా, ఎశ్వంత్, విజయ్, మహేష్, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

## మారుతి నగర్ శివాజీ పార్క్‌లో నూతన బోర్ పనులకు సర్వే



**మల్కాజిగిరి - నవభూమి ప్రతినిధి :** మారుతి నగర్ లోని శివాజీ పార్క్ లో నూతనంగా ఏర్పాటు చేయనున్న బోర్ పనులను గురువారం డివిజన్ కార్పొరేటర్ వి శ్రవణ్ అధికారులతో కలిసి పరిశీలించారు . ఇక్కడి పార్కులో కొత్తగా వేయనున్న బోరు వల్ల పార్కును సుందరీకరణ తోపాటు కాలనీ వాసుల కూడా నీటి ఎద్దడిని నివారించేందుకు అవకాశం ఉంటుందని ఆయన పేర్కొన్నారు, ఈ కార్యక్రమం లో జియోలోజిస్ట్ రామారావు, రాజు, వెంకటేష్, మాజీ కౌన్సిలర్ విజయ్, వేణు యాదవ్,జై కృష్ణ, రాంచేందర్ ముదిరాజ్, శంకర్, రవి,అనిల్ తదితరులు పాల్గొన్నారు.


## సింగరేణి క్వార్టర్ల కొరకు కౌన్సిలింగ్

**రామగిరి మార్చి 06 నవభూమి:**-సింగరేణి సంస్థ సిఇఆర్ క్లబ్ నందు ఆర్జీ-2 ఏరియా, జీడీకే 11 ఇంక్లైన్ మరియు ఓసిపి-1 ఉద్యోగులలో ఇంతవరకు క్వార్టర్ లేని ఉద్యోగులకు మరియు చేంజ్ ఆఫ్ క్వార్టర్స్ కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగింది. ఈ కౌన్సిలింగ్ లో 565 క్వార్టర్లకు గాను 233 మంది ఉద్యోగులు దరఖాస్తు చేసుకోగా కౌన్సిలింగ్ కి 127 మంది హాజరైనారు అందులో 108 మంది ఉద్యోగులు క్వార్టర్లను తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో అఫిషియేటింగ్ ఎస్ఓ టు జీఎం ఎస్.సంతోష్ కుమార్, ఏఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ జిగురు రవీందర్, డిజిఎం (పర్సనల్) అండ్ అధికార ప్రతినిధి ఎస్.అనిల్ కుమార్, ఇఇ సివిల్ ప్రతాపగిరి రాజు, డి వై పి ఎం వేణుగోపాల్, మరియు క్వార్టర్ సెక్షన్ ఇంచార్జ్ క్లర్క్ మమతా, స్పోర్ట్స్ సూపర్వైజర్ నరేందర్ రెడ్డి, జయ తదితరులు పాల్గొన్నారు.

# ఇరిగేషన్ అధికారులపై చర్యలు తీసుకోండి

- కోమటి కుంటలో వాసవి కన్స్ట్రక్షన్ 8,9 బ్లాక్ ఎఫ్ టిఎల్- బఫర్ జోన్లు అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలి










**కుత్బుల్లాపూర్ - మార్చి 6:(నవభూమి ప్రతినిధి)** బాచుపల్లి కోమటికుంటలో వాసవి కన్స్ట్రక్షన్ 8, 9 బ్లాక్ ఎఫ్టిఎల్- బఫర్ జోన్లో అక్రమ నిర్మాణాలపై గతంలోనే పోలీస్ కేసులు ఎలాంటి నిర్మాణాలు చేపట్టాలని హెచ్ఎండిఏ ఉత్తర్వులు హైకోర్టు నందు రేట్ పిటీషన్ (%భౌ%:35954/2024) జరుగుతున్న, కలెక్టర్/ఇరిగేషన్ ఎన్ఓసి ఇచ్చిన తర్వాతనే నిర్మాణం జరగాలని కోర్టు ఉత్తర్వుల ఉన్నందున వాసవి కన్స్ట్రక్షన్కు లబ్ధి చేకూర్చడానికి ఇటీవలే ఇరిగేషన్ కొత్తగా వచ్చిన ఉన్నత స్థాయి అధికారులుఎఫ్ టిఎల్ మ్యాపుల నందు డాటను వక్రీకరించి, తప్పుడు రిపోర్ట్ కలెక్టర్ కార్యాలయంలో సమర్పించడం పై పూర్తిస్థాయిలో విచారణ జరిపి, వాసవి అధికారులపై చర్యలు తీసుకోవాలని అడిషనల్ కలెక్టర్ కి ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆకుల సతీష్ మాట్లాడుతూ వాసవి కన్స్ట్రక్షన్ గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో అధికార దుర్వినియోగం చేస్తూ చెరువు ఎఫ్ టి ఎల్ బఫర్ జోన్లో ఆక్రమించుకొని, అక్రమ నిర్మాణాలపై పోలీస్ కేసులు నమోదు చేయడం 8,9 బ్లాక్లందు నిర్మాణాలు చేపట్టొద్దని మరియు కలెక్టర్ పూర్తి వాస్తవాలతో ఎఫెక్ట్ టి ఎల్ పై ఉత్తర్వుల ప్రకారం చర్యలు తీసుకోవచ్చని కోర్టు ఉత్తర్వుల ఉన్నందున దీన్ని ఆసరాగా చేసుకుని వాసవి కన్స్ట్రక్షన్ లాభం చేకూర్చడానికి2019లో మ్యాప్స్ ఎఫ్.టి.ఎల్ కోఆర్డినేట్స్ మారుస్తూ, 2023లో ఇరిగేషన్ ఆఫీస్ కార్యాలయం కోసం తయారుచేసిన మ్యాప్ ని జతపరుస్తూ కలెక్టర్ కార్యాలయానికి సమర్పించడం చూస్తేనే, ఇరిగేషన్ అధికారులు 2023లో జరిగిన జాయింట్ సర్వే రిపోర్ట్ కి (ఏప్రిల్ సెప్టెంబర్)విరుద్ధంగా ఇవ్వడం పై పూర్తిస్థాయిలో విచారణ జరిపి, సంబంధిత అధికారులపై, వాసవి కన్స్ట్రక్షన్ పై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని వాసవి కన్స్ట్రక్షన్ కి ఎఫ్టిఎల్ నందు ఆక్రమణకు గురైన ఎకరం స్థలం మరొకచోట బదిలీ చేసే అధికారం ఎవరికి లేదని వాసవి కన్స్ట్రక్షన్ కి నష్టపరిహారం కింద ఇచ్చే భూమి సంబంధిత సైట్ లో లేదని ఎఫ్ టి ఎల్ కోఆర్డినేట్స్ వాసవి అనుకూలంగా ఎందుకు మార్చారు అని?. గత రెండు సర్వేల నందు చెరువు లెఫ్ట్ ఎల్ లో 8, 9 బ్లాక్లో ఆక్రమించుకున్నారని స్పష్టంగా పేర్కొన్నారు కాబట్టి, తక్షణమే వాసవి కన్స్ట్రక్షన్ 8 9 బ్లాక్ పై చట్టరీత్యా చర్యలు తీసుకొని మరియు చెరువును పునరుద్ధరించి ప్రజా అవసరాలకు వినియోగించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ గౌడ్ ,అరుణ్ రావు, మాధవరావు ,శ్యాం పాల్గొన్నారు

# కూకట్పల్లి నియోజకవర్గం ఐయన్.టి.యు.సి అధ్యక్షులుగా కర్క నాగరాజు నియామకం

**కంటోన్మెంట్, నవభూమి ప్రతినిధి ,మార్చ్ 6 :** కూకట్పల్లి నియోజకవర్గం పరిధిలోని మూసాపేట్ ప్రాంతానికి చెందిన హెచ్.ఏ.ల్ పరిశ్రమలో కార్మికుడిగా పనిచేస్తున్న కర్క నాగరాజు ను కూకట్పల్లి నియోజకవర్గం ఐ.యన్.టి.యు.సి అధ్యక్షులు గా నియమించినారు. నియామక పత్రాన్ని కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ గురువారం కర్క నాగరాజు కి అందజేశారు. వారు మాట్లాడుతూ నియోజకవర్గం లో కార్మికుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని కార్మికులకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, పి.జె.ఆర్ ను ఆదర్శనంగా తీసుకుని ముందుకు వెళ్తున్న యువ కార్మిక నాయకులు కర్కనాగరాజు కి పార్టీ తరపున, నా తరపున సహాయ సహకారాలు అందిస్తానని వారు పేర్కొన్నారు. కర్క నాగరాజు మాట్లాడుతూ నా పై నమ్మకం తో ఐ.యన్.టి.యు.సి కూకట్పల్లి నియోజకవర్గం అధ్యక్షులు గా నియమించిన బండి రమేష్ కు జాతీయ ఐ.యన్.టి.యు.సి అధ్యక్షులు డాక్టర్ జి. సంజీవరెడ్డి కి, జాతీయ కార్యదర్శి ఆర్. ప్రకాష్ గౌడ్ కు , మేడ్చల్ జిల్లా ఐ.యన్.టి.యు.సి అధ్యక్షులు కూన భరత్ గౌడ్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు.నియోజకవర్గం లో కార్మికుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికై తన వంతు కృషి చేస్తానని తెలిపారు.నియోజకవర్గం లో ఐ.యన్.టి.యు.సి ని బలోపేతం చేస్తూ అందరి సహకారం తో ప్రభుత్వ పథకాలను ప్రజలకు, కార్మికులకు అందె విదంగా కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమం లో మాజీ వైస్ చైర్మన్ లక్ష్మయ్య, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కర్క పెంటయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ పుష్పరెడ్డి, వైస్ చైర్మన్ ప్రకాష్, మాదిరెడ్డి యుగేందర్ రెడ్డి,సుధాకర్ రెడ్డి,అనిల్, అరుణ్కుమార్, హెచ్.ఏ.ల్ యూనియన్ నాయకులు సిబ్గ తుల్లాహ్, శ్రీకాంత్, వెంకటపతి,అబ్దుల్ షకూర్, కృష్ణా, నాగార్జున, బాలరాజ్, అశోక్,తదితరులు పాల్గొన్నారు.



# రేమాండ్ టెక్స్టైల్ షోరూం ప్రారంభోత్సవం

- ముఖ్యఅతిథిగా కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి శాసనసభ్యులు, నాణ్యతే ముఖ్య ఉద్దేశం
- బ్రాండెడ్ దుస్తులు షాపు ప్రత్యేకతలు





**ఎల్బీనగర్ నవభూమి ప్రతినిధి-** రేమాండ్ టెక్స్టైల్ షోరూం వనస్థలిపురంలో ఘనంగా ప్రారంభోత్సవం ముఖ్య అతిథులుగా కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి రాగుల వెంకటేశ్వర్ రెడ్డి హాజర్ నిర్వాహకులు అమిత్ రెడ్డి మాట్లాడుతూ రెండవ బ్రాంచి ప్రారంభం దీనికి ప్రధాన కారణం కస్టమర్స్ చూపించిన ఆధర అభిమానాలే సరసమైన ధరలకు అందించడమే మా ముఖ్య ఉద్దేశం నాణ్యత మా ప్రాముఖ్యత బ్రాండెడ్ సెలెక్టెడ్ ఐటమ్స్ అందుబాటులో ఉంటాయి వివాహ వరుడుకి సంబంధించిన వస్త్రాలు అందుబాటులో ఉంటాయి ఈ ప్రాంత ప్రజలు సద్వినియోగ పరచుకోగలరని మా యొక్క మనవి ఈ కార్యక్రమంలో లింగస్వామి సుంకోజ్ రమేష్‌చారి బంధుమిత్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# దినకర్ నగర్ డ్రైనేజీ సమస్య పరిష్కరించడానికి కృషి

### వెంకటాపురం కార్పొరేటర్ సబితా అనిల్ కిషోర్ గౌడ్



**అల్వాల్ ,నవభూమి ప్రతినిధి, మార్చ్ 6 :** వెంకటాపురం డివిజన్ పరిధిలోని దినకర్ నగర్‌లో డ్రైనేజీ సమస్య పరిష్కరించడానికి తమ వంతు కృషి చేస్తున్నామని కార్పొరేటర్ సబితా అనిల్ కిషోర్ అనిల్ కిషోర్ గౌడ్ తెలిపారు గురువారం ఆరు లక్షల రూపాయల వ్యయంతో చేపట్టనున్న భూగర్భ డ్రైనేజీ పనులను కాలనీవాసులు నాయకులతో కలిసి ప్రారంభించారు .ఈ సందర్భంగా మాట్లాడుతూ డివిజన్ పరిధిలో సమస్యలను పరిష్కరించడానికి తమ వంతు ఎప్పటికీ అప్పుడు కృషి చేస్తున్నామని చెప్పారు . కార్యక్రమంలో కాలనీ వాసులు విజయ్ ,అమర్ ,నంద కిషోర్ ,ప్రసాద్ ,కిరణ్ ,వెంకటయ్య ,సందీప్ ,సంతోష్ బిఆర్ఎస్ నాయకులు నాయకులు లోకేష్ ,సతీష్ ,ప్రభాకర్ ,మోసిన్ ,రాజు ,అనిల్ ,అమూల్ ,జంధర్ ,మురళి గౌడ్ ,రాజు పాల్గొన్నారు

# కన్నుల పండుగా గోదాదేవి, వెంకటేశ్వర స్వామి కల్యాణోత్సవం

**కుత్బుల్లాపూర్ - మార్చి 6:(నవభూమి ప్రతినిధి)** జీడిమెట్ల డివిజన్ గోదావరి హొమ్స్‌లోని వెంకటేశ్వర స్వామి దేవాలయం నందు నిర్వహించిన స్వామివారి కల్యాణ మహోత్సవానికి బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ. కలియుగ ప్రత్యక్ష దైవమైన ఆ వెంకటేశ్వర స్వామి దయతో ప్రజలంతా సుఖ సంతోషాలు, అష్టైశ్వర్యాలతో జీవించాలన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సంపత్ మాధవరెడ్డి, కుంట సిద్ధిరాములు, సుధాకర్ గౌడ్, నరేందర్ రెడ్డి, సంపత్ గౌడ్, జ్ఞానేశ్వర్ ముదిరాజ్, సమ్మయ్య నేత, కాలే నాగేష్, కాలే గణేష్, విజయ్ హరీష్, బాల మల్లేష్, రాజు యాదవ్, శ్రవణ్, ఆలయ కమిటీ అధ్యక్షులు ఎస్. తిరుమల్ రావు, ప్రధాన కార్యదర్శి ఎస్. మాధవ రెడ్డి, ఉపాధ్యక్షులు ఎస్. వెంకటేశం, కోశాధికారి కె .రామాచారి, కాలనీవాసులు సుమేద్ సింగ్, రాంబాబు, సాయిబాబా, కిష్టయ్య, చంద్రారెడ్డి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు







## మహిళా దినోత్సవం సందర్భంగా ఉచిత ఫ్రెష్ కార్డ్‌తో

# మహిళల ప్రయాణాన్ని సరసమైనదిగా మార్చిన ఫ్రెష్ బస్

**ఖైరతాబాద్ మార్చి 06 (నవభూమి ప్రతినిధి)-** మహిళా దినోత్సవం పురస్కరించుకుని ప్రారంభించిన ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా, మార్చి 7 మరియు 8 తేదీలలో తమ అన్ని మార్గాల్లో ఫ్రెష్‌బస్ లో ప్రయాణించే మహిళలకు ఉచిత ఫ్రెష్ కార్డులను అందిస్తోన్న ఫ్రెష్‌బస్. ఈ ఆఫర్ ఫ్రెష్‌బస్ వెబ్‌సైట్ లేదా యాప్ ద్వారా బుక్ చేసుకునే మహిళలకు మాత్రమే అందుబాటులో ఉంటుంది. దీని ద్వారా, వారు తమ తదుపరి 10 ట్రిప్పులలో ప్రతిదానికీ రూ. 50 తగ్గింపు పొందగలరు.ఫ్రెష్‌బస్ ఫ్రెష్ కార్డ్ తరచుగా ప్రయాణించేవారికి ప్రతి ప్రయాణంలో పొదుపును అందిస్తుంది. అందువల్ల, క్రమం తప్పకుండా ప్రయాణించే వ్యక్తులకు తాజా కార్డు మరింత ప్రయోజనకరంగా మారుతుంది.మహిళా దినోత్సవం పురస్కరించుకుని ఫ్రెష్‌బస్ మహిళల కోసం ప్రత్యేకంగా ఫ్రెష్ కార్డును తీసుకువచ్చింది. మార్చి 7, 8 తేదీలలో ప్రయాణించే మహిళలకు ప్రత్యేకంగా ఫ్రెష్ కార్డులను అందించగలరు. దీని ద్వారా వారు తరువాత ఆరు నెలల పాటు చేసే 10 ట్రిప్పులపై రూ. 500 తగ్గింపు (ఒక్కో ట్రిప్పుకు రూ. 50 తగ్గింపు) పొందగలరు. ఈ ఆఫర్ ఫ్రెష్ బస్ కామ్ మరియు ఫ్రెష్‌బస్ యాప్‌లో మాత్రమే అందుబాటులో ఉంటుంది. ఫ్రెష్‌బస్ వ్యవస్థాపకుడు మరియు సీఈఓ సుధాకర్ రెడ్డి చిర్రా మాట్లాడుతూ,లి "ఫ్రెష్‌బస్ ప్రజలకు రవాణాను అందించడమే కాదు, వారి మాట వింటుంది. మహిళా ప్రయాణికుల నుండి





Fresh Bus

అభిప్రాయాలను తీసుకోవడం ద్వారా, వారి ప్రయాణ అనుభవాన్ని మెరుగుపరచడానికి మేము గణనీయమైన చర్యలు తీసుకున్నాము. 24/7 మహిళా హెల్ప్‌లైన్‌ను ప్రారంభించాము. మహిళలకు ఇంటర్‌సిటీ ప్రయాణాన్ని మరింత సురక్షితంగా మరియు సౌకర్యవంతంగా చేయడానికి మేము కట్టుబడి ఉన్నాము. మహిళా దినోత్సవం సందర్భంగా, మహిళలకు వారి ప్రయాణాన్ని మరింత సరసమైనదిగా చేయడానికి మేము ఉచిత ఫ్రెష్ కార్డ్ అందిస్తున్నాము" అని అన్నారు. ఫ్రెష్‌బస్ ఇప్పటివరకు 6.5 లక్షల మంది ప్రయాణికులకు సేవలందించింది. ఈ ప్రయాణీకులలో, 1.94 లక్షలు అంటే 30% మంది మహిళలు. గతంలో ఫ్రెష్‌బస్ లో ప్రయాణించే ప్రతి నలుగురు ప్రయాణికులలో ఒకరు మహిళ కాగా నేడు, ప్రతి ముగ్గురు ప్రయాణీకులలో ఒకరు మహిళ. ఇది సంస్థ సేవలపై మహిళలకు పెరుగుతున్న విశ్వాసాన్ని ప్రతిబింబిస్తుంది.

# రాబోయే కాలంలో మున్సిపల్ కార్మికుల సమస్యలపై ఉద్యమం

**మేడ్చల్ - మార్చి 6:(నవభూమి ప్రతినిధి)** మేడ్చల్ జిల్లా మున్సిపల్ కమిటీ అధ్యక్షులు హరినాథ్ అధ్యక్షతన యాప్రల్ కార్యాలయం నందు సమావేశం జరిగినది ఈ సమావేశంలో జిల్లా కమిటీ సభ్యులందరూ హాజరయ్యారు .మున్సిపల్ కార్మికుల యొక్క సమస్యలు చర్చించడం జరిగినది కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత వేతనాలు పెంచలేదని పిఆర్సి వెంటనే అమలు చేయాలని పేర్మినెంట్ కార్మికులకు నాలుగు డీఏల్ ఇయ్యాలని పిఎఫ్ సిపిఎఫ్ లెక్కలు సరిగా కార్మికులకు సమాచారం తెలుపుట లేదని ఈ సమాచారంలో చర్చించడం జరిగినది ఈ సమావేశమునకు ముఖ్యఅతిథిగా రాష్ట్ర ఏఐటియుసి మున్సిపల్ ప్రధాన కార్యదర్శి కార్మికుల యొక్క సమస్యలను పరిష్కారం చేయుట కొరకు రాబోయే కాలంలో ఉద్యమాలు చేయాలని పిలుపునిచ్చినారు మరియు గతంలో జిహెచ్ఎంసి లో పనిచేయు కార్మికులకు పర్సనల్ ప్రొటెక్షన్ ఎక్విప్మెంట్స్ ఇచ్చేవారు కానీ ఇంతవరకు పనిచేయుటకు కిట్లు ఇయ్యలేదు మరియు చీపిరి కట్టలు కూడా లేవు అదేవిధంగా మేడ్చల్ జిల్లా గౌరవ అధ్యక్షులు %+% మహేందర్ గారు మాట్లాడుతూ కార్మికులకు ఎండలు బాగా ఉన్నందువలన ఐదు గంటలకు వచ్చి 12 గంటల వరకు హాజరైసి వారికి ఇంటికి పంపియ్యాలి ప్రతి ఏరియాలో నీటి సరఫరా కూడా చేయాలని కార్మికులకు మజ్జిగ ప్యాకెట్ కూడా ఇవ్వాలని మున్సిపాలిటీ వారికి





తెలియపరచాలని కోరినారు ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా ఏఐటీయూసీ కార్యదర్శి శ్రీనివాస్ మున్సిపల్ సంఘం మాజీ అధ్యక్షులు రాములు మరియు మేడ్చల్ జిల్లా మున్సిపల్ కార్యదర్శి బి ఐ శ్రీనివాస్ కమలమ్మ సుశీల నీలమ్మ శ్రీదేవి మరియు జిల్లా కమిటీ మెంబర్లు అల్వాల్ మండల సిపిఐ కార్యదర్శి సహదేవ్ సీనియర్ నాయకులు జంగయ్య తదితరులు పాల్గొన్నారు

# ఆలయ నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలి

- విఎన్ఆర్ ట్రస్ట్ చైర్మన్ వడ్డేపల్లి రాజేశ్వరరావు
- నూతనంగా శ్రీ కాశీ విశ్వనాథ సహిత అన్నపూర్ణేశ్వరి ఆలయ నిర్మాణం పనులకు భూమి పూజ



**కూకట్‌పల్లి, మార్చి 06, (నవభూమి ప్రతినిధి) :** పరమశివుని కృపతో ఆలయ నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని వి.ఎన్.ఆర్ ట్రస్ట్ చైర్మన్ వడ్డేపల్లి రాజేశ్వరరావు అన్నారు. కూకట్ పల్లీ వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని శ్రీ అయ్యప్ప స్వామి ఆలయ ప్రాంగణంలో నూతనంగా శ్రీ కాశీ విశ్వనాథ సహిత అన్నపూర్ణేశ్వరి ఆలయ నిర్మాణం పనుల ప్రారంభం సందర్భంగా



గురువారం (వి.ఎన్.ఆర్ ట్రస్ట్) చైర్మన్ వడ్డేపల్లి రాజేశ్వరరావు, యామిని దంపతులు పాల్గొని భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే సంవత్సరం శివరాత్రి వరకు శ్రీ కాశీ విశ్వనాథ, అన్నపూర్ణేశ్వరి దేవతల దర్శన భాగ్యం భక్తులకు కలగాలన్నారు. మనస్పూర్తిగా శివపార్వతులను వేడుకొని దృఢ సంకల్పం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో అయినేని సుదర్శన్ రావు, నాయినేని సూర్యారావు, కుర్మయ్యగారి సుదర్శన్ రావు, వడ్డేపల్లి భూపతి రావు, వడ్డేపల్లి మురళీధర్ రావు, గొట్టిముక్కుల భాస్కర్ రావు, భగవాన్, కిషోర్, కాలనీవాసులు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఓల్డ్ అల్వాల్‌లోని మహాలక్ష్మి దేవాలయంలో ఐదో వార్షికోత్సవం



**అల్వాల్, నవభూమి ప్రతినిధి ,మార్చ్ 6:** శ్రీ మహాలక్ష్మి దేవాలయం టెంపుల్ అల్వాల్ ఐదవ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాల లో రెండవ రోజు సుప్రభాత సేవ మూలమూర్తులకు విశేష అభిషేకాలు, అలంకరణ, తీర్థ ప్రసాద వితరణ గావించారు. చివరి రోజు శుక్రవారం శ్రీలక్ష్మి మూల మంత్ర హోమం, మహా పూర్ణాహుతి, సంప్రోక్షణ తదనంతరము మహా అన్న ప్రసాద వితరణ ఉంటుందని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు .అన్న ప్రసాద వితరణకు, పూల అలంకరణకు ఆలయ అభివృద్ధికి, భక్తులు పాల్గొని విరాళములు ఇచ్చి అమ్మవారి కృపకు పాత్రులు కావాలని తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షుడు సుధాకర్ , సెక్రటరీ సూర్యప్రకాష్, సుబ్రహ్మణ్యం కమిటీ మెంబర్లు పాల్గొన్నారు

# మారుతి నగర్ శివాజీ పార్క్‌లో నూతన బోర్ పనులకు సర్వే



**మల్కాజిగిరి - నవభూమి ప్రతినిధి :** మారుతి నగర్ లోని శివాజీ పార్క్ లో నూతనంగా ఏర్పాటు చేయనున్న బోర్ పనులను గురువారం డివిజన్ కార్పొరేటర్ వి శ్రవణ్ అధికారులతో కలిసి పరిశీలించారు . ఇక్కడి పార్కులో కొత్తగా వేయనున్న బోరు వల్ల పార్కును సుందరీకరణ తోపాటు కాలనీ వాసుల కూడా నీటి ఎద్దడిని నివారించేందుకు అవకాశం ఉంటుందని ఆయన పేర్కొన్నారు ఈ కార్యక్రమం లో జియోలోజిస్ట్ రామారావు, రాజు, వెంకటేష్, మాజీ కౌన్సిలర్ విజయ్, వేణు యాదవ్,జై కృష్ణ, రాంచేందర్ ముదిరాజ్, శంకర్, రవి,అనిల్ తదితరులు పాల్గొన్నారు

# ప్రజల సమస్యలను పరిష్కరించడమే తన లక్ష్యం

### కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు గాదె శివ చౌదరి



**కూకట్‌పల్లి, మార్చి 06, (నవభూమి ప్రతినిధి) :** ప్రజల సమస్యలను పరిష్కరించడమే తన లక్ష్యమని కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు గాదె శివ చౌదరి అన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ ఆదేశాల అనుసారం ప్రజా సమస్యలను దృష్టిలో ఉంచుకొని గురువారం కాలనీలలో సమస్యల పరిష్కార దిశగా చర్యలు చేపట్టారు. పచ్చదనం పరిశుభ్రత లో భాగంగా కేపీహెచ్బీ డివిజన్ పరిధిలోని వసంత్ నగర్,గోపాల్ నగర్, ధర్మ రెడ్డి కాలనీ, శ్రీల పార్క్ ప్రైడ్ కమ్యూనిటీ, ఐ డి పీ ల్ కాలనీలో ఆయన పర్యటించి డ్రైనేజ్ సమస్యల పరిష్కారం, రోడ్ల పరిశుభ్రత, చెత్త కుప్పల తొలగింపు చర్యలు చేపట్టారు.ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# సిద్ది వినాయకనగర్‌లో అనుమతి లేని భవనాల కూల్చివేతలు, సీజ్

**కుత్బుల్లాపూర్ - మార్చి 6:(నవభూమి ప్రతినిధి)** గాజులరామాపురం సర్కల్ పరిధిలోని సూరారం సిద్ది వినాయకనగర్ ప్లాటు నెంబర్ 35,36లో అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపట్టడంతో ఆర్కే ట్రాన్స్ యాజమాన్యం ఫిర్యాదు చేయడం మూడు బిల్డింగ్ లను అనుమతులు అంతస్తులు ను జేసిబితో గాజుల రామాపురం సర్కల్ టౌన్ ప్లానింగ్ సెక్షన్ ఆఫీసర్ తుల్జాసింగ్ పోలీసుల బందోబస్తు మధ్య జేసిబితో కూల్చివేశారు. ఏలాంటి నిర్మాణాలు చేయకుండా భవనాలను సీల్ చేశారు. అక్రమణలను కూల్చి వద్దని కాంగ్రెస్ నాయకులు శ్రీదర్ రెడ్డి, రాజ్ చార్జీ అధికారులు అడ్డు చేపట్టారు. టౌన్ ప్లానింగ్ సిబ్బంది అక్రమణలను జేసిబితో కూల్చివేశారు. సిద్ది వినాయక నగర్ అక్రమణలను కూల్చి వేసే, విషయం లో భవనం యాజమానులు ఒక ప్రక్క గాజుల టౌన్ ప్లానింగ్ సెక్షన్ ఆఫీసర్ తుల్జాసింగ్ ముందు కలిసి వెళ్లగా,కాదనీ గాజులు రామాపురం కమీషనర్ మల్లారెడ్డినీ కలిశారు. రామరం సర్కల్ కమీషనర్ ను కలిశారు. అధికారుల ఇద్దరి మధ్య సఖ్యత లేకపోవడంతో భవన యాజమానులు బలయ్యారు. అక్రమ నిర్మాణాలు తొలిగించే విషయంలో డిప్యూటి కమీషనర్, టౌన్ ప్లానింగ్ మద్యం ఏమి జరుగుతుందో చూడాల్సిందే.









# గంజాయి, హెరాయిన్ ముఠా పట్టివేత

■ **అరెస్ట్ చేసిన శంషాబాద్ ఆబ్కారీ పోలీసులు**

**శేరిలింగంపల్లి-నవభూమి ప్రతినిధి, మార్చి 6:** నిషేధిత గంజాయి, హెరాయిన్ మాదక ద్రవ్యాలను విక్రయిస్తున్న ముఠాను ఆబ్కారీ పోలీసులు అరెస్టు చేశారు. ఎక్సైజ్ రంగారెడ్డి జిల్లా డిప్యూటీ కమిషనర్ దశరథ, ఎక్సైజ్ సూపరింటెండెంట్ కృష్ణ ప్రియ ఆదేశాల మేరకు శంషాబాద్ ఏఈఎస్ శ్రీనివాస్ రెడ్డి పర్యవేక్షణలో జిల్లా టాస్క్ ఫోర్స్, శంషాబాద్ టీమ్ రాత్రి సమయంలో దాడులు జరిపి గంజాయి, హెరాయిన్ ముఠాను పట్టుకున్నారు. వివరాలిలా ఉన్నాయి. చందానగర్, శేరిలింగంపల్లి ప్రాంతంలో గంజాయి అక్రమ విక్రయాలపై విశ్వసనీయ సమాచారం మేరకు బుధవారం రాత్రి శంషాబాద్ డీటీఎఫ్ బృందం పర్యవేక్షణలో గంజాయి ముఠాను అరెస్టు చేశారు. బీహార్ కు చెందిన డ్రగ్స్ వ్యాపారి నరేష్ సహ్ని (33), పశ్చిమబెంగాల్ రాష్ట్రంలోని మాల్దా ప్రాంతానికి చెందిన డ్రగ్స్ విక్రయదారుడైన సుబోల్ బిశ్వాస్ (33) లను అరెస్ట్ చేశారు. ముఠా సభ్యుల నుండి 3.1 కిలోల పొడి గంజాయి, 7.5 గ్రాముల హెరాయిన్, బ్రౌన్ షుగర్, రెండు మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ బి.ప్రవీణ్ కుమార్, ఎస్ఐ జి.శ్రీకాంత్ రెడ్డి, సిబ్బంది ఫఖ్రుద్దీన్, మల్లేష్, గణేష్, నెహ్రూ, శేఖర్ పాల్గొన్నారు. సీజ్ చేసిన మాదక ద్రవ్యాలు, రెండు



మొబైల్ ఫోన్లను తదుపరి దర్యాప్తు నిమిత్తం శేరిలింగంపల్లి ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ కు అప్పగించారు.

### ఘనంగా శ్రీ కార్యసిద్ధి

# అభయాంజనేయ స్వామి వారి 5వ వార్షికోత్సవం





**కూకట్‌పల్లి, మార్చి 06, (నవభూమి ప్రతినిధి):** వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని వివేకానంద నగర్ కాలనీ లో గల శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం ప్రాంగణం లో గల శ్రీ కార్యసిద్ధి అభయాంజనేయ స్వామి వారి 5వ వార్షికోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ, కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాయి నేనీ చంద్రకాంత్, ప్రసాద్, నాని, నాగేశ్వరరావు, కృష్ణం రాజు, కుమార్, భక్తులు తదితరులు పాల్గొన్నారు

# వైభవంగా శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయం 5వ వార్షికోత్సవ వేడుకలు

### ప్రత్యేక పూజలు చేసిన వడ్డేపల్లి రాజేశ్వరరావు దంపతులు



**కూకట్ పల్లి, మార్చి 06, (నవభూమి ప్రతినిధి):** వివేకానంద నగర్ కాలనిలోని శ్రీ వెంకటేశ్వర ఆలయ ప్రాంగణం నందు వెలిసిన శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయం 5 వ వార్షికోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు వారి సతీమణి యామిని తో కలిసి అభయాంజనేయ స్వామి వారి ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొని స్వామి వారి దివ్యదర్శనం చేసుకుని హనుమాన్ చాలీసా చదివారు. అనంతరం ఆలయ ప్రధాన అర్చకులు వడ్డేపల్లి రాజేశ్వరరావు, యామిని దంపతులకు వేద ఆశీర్వచనం ప్రసాదించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధార్మిక కార్యక్రమాల తోనే మనసుకు ప్రశాంతత లభిస్తుందన్నారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో వర్ధిల్లాలని అభయ ఆంజనేయ స్వామిని వారు వేడుకున్నారు.

# నిరుపేద యువతి వివాహానికి పుస్తె మట్టెలు అందించిన పెద్దపల్లి లయన్స్ క్లబ్

### రూ.50 వేల విలువ చేసే పుస్తె మట్టెలు, చీరలు అందచేత

**రామగిరి మార్చి 06 నవభూమి:**-రామగిరి మండలం రత్నాపూర్ గ్రామానికి చెందిన నిరుపేద యువతి కట్టెకోల సాన్వి (రవళి) వివాహం గురువారం జరుగుతుండగా లయన్స్ క్లబ్ ఆఫ్ పెద్దపల్లి ఆధ్వర్యంలో బుధవారం రూ 50 వేలు విలువ చేసే రాత్రి పుస్తె మట్టెలు, పెళ్లి బట్టలు, వంట పాత్రలు అందచేశారు. రత్నపూర్ గ్రామ మాజీ సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీ రావు రవళి పరిస్థితి ని వివరించి పెళ్ళికి సహాయం చేయాల్సిందిగా పెద్దపల్లి లయన్స్ క్లబ్ దృష్టికి తీసుకువచ్చారు. పేదింటి అమ్మాయి తల్లి కూలీ పనిచేస్తూ చదివించి పెళ్లి చేయాలనీ ఇబ్బందులు పడుతూ సమాజం లోని దాతల సహాయం కోరడంతో లయన్స్ క్లబ్ పెద్దపల్లి వారు తమ ఉదారతను చాటుకొని ముందుకు వచ్చారు. ఈ విషయంలో వెంటనే స్పందించిన పెద్దపల్లి లయన్స్ క్లబ్ సభ్యుల సహకారంతో రూ.50 వేలు సేకరించి పుస్తె మట్టలు, కనకదుర్గ షాపింగ్ వారి సహకారంతో పెళ్లి బట్టలు, వంటపాత్రలను అందచేశారు. లయన్స్ క్లబ్ ఆఫ్ పెద్దపల్లి ఇప్పటివరకు అనేకమంది నిరుపేదల పెళ్లిళ్లకు సహాయం చేసింది. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ పెద్దపల్లి ప్రెసిడెంట్ లయన్ వేల్పుల రమేష్, సెక్రటరీ లయన్ బోడకుంట రామ్ కిషన్, రత్నపూర్ మాజీ సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీ రావు, మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణ రెడ్డి, క్లబ్ పాస్ట్ ప్రెసిడెంట్ లయన్ సాదుల వెంకటేశ్వర్లు, సీనియర్ సభ్యులు లయన్ బెల్లంకొండ జయపాల్ రెడ్డి, లయన్ కావేటి రాజగోపాల్, లయన్ నల్ల రాజేందర్, లయన్ జక్కుల సాయిలు, సెంటినరీ కాలనీ క్లబ్ ప్రెసిడెంట్ ముల్కూరి శ్రీనివాస్, పూజారి సౌమిత్రి కృష్ణ, మాజీ వార్డు సభ్యులు కొవ్వూరి సురేష్, కొప్పుల రవీందర్ రావు, పొనగంటి వీరేశం,సందవేన కుమార్, మేకల మారుతీ, అసం తిరుపతి, జక్కుల ఆశాలు, ధర్మల సంజీవ్ కుమార్, కొండు వేణు, తదితరులు పాల్గొన్నారు.

# కాలనీలో అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు కృషి

■ పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ





**కూకట్‌పల్లి, మార్చి 06, (నవభూమి ప్రతినిధి) :** కాలనీ లో అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. గురువారం హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని హెచ్ఎంటీ శాతవాహన నగర్ కాలనీ కో ఆపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ లిమిటెడ్ అసోసియేషన్ కార్యాలయం ను ఆయనతో పాటు కార్పొరేటర్లు దొడ్ల వెంకటేష్ గౌడ్, నార్నె శ్రీనివాసరావు, ఉప్పలపాటి శ్రీకాంత్ లు ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ మాట్లాడుతూ హెచ్ఎంటీ శాతవాహన నగర్ కాలనీ కో ఆపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ లిమిటెడ్ అసోసియేషన్ వారి నూతన కార్యాలయం ను ప్రారంభించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. కార్యాలయం లో కాలనీ సమస్యలు పరిష్కరించుకోవడానికి, చిన్న సమావేశాలు ఏర్పాటు చేసుకోవడానికి ఎంతగానో దోహదపడుతుందన్నారు, కాలనీ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయన్నారు. అసంపూర్తిగా మిగిలిపోయిన పెండింగ్ పనులు త్వరలోనే పూర్తి చేస్తానన్నారు. అసోసియేషన్ సభ్యులు కాలనీ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎంటీ శాతవాహన నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ రత్నప్రసాద్, వైస్ ప్రెసిడెంట్ బాబు రావు, జనరల్ సెక్రెటరీ యాదిరెడ్డి, జాయింట్ సెక్రెటరీ సీవీఆర్ రెడ్డి ఆర్గనైజింగ్ సెక్రెటరీ వెంకట్ రావు, ఆర్గనైజింగ్ సెక్రెటరీ(స్పోర్ట్, కల్చరల్) రమానాథం, హెచ్ఎంటి శాతవాహన నగర్ కాలనీ కో ఆపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ లిమిటెడ్ అసోసియేషన్ నూతన కార్యవర్గ సభ్యులు చీఫ్ ప్యాటర్న్ రామకోటేశ్వరరావు, మెంబర్లు బాబు రావు, యాదిరెడ్డి, రాజు, హన్మంత రాజు, నాయకులు ప్రసాద్, పోతుల రాజేందర్, దేవేందర్ రెడ్డి, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు

# సోషల్ మీడియాలో అసభ్యకరమైన పోస్టులు పెడుతున్న బీఆర్ఎస్ నాయకులపై చర్యలు తీసుకోవాలి

■ కెపిహెచ్బి పోలీసులకు ఫిర్యాదు ఇచ్చిన కాంగ్రెస్ నాయకులు శేరి సతీష్ రెడ్డి






**కూకట్‌పల్లి, మార్చి 06, (నవభూమి ప్రతినిధి) :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఫోటోలు మార్ఫింగ్ చేసి వివిధ సోషల్ మాధ్యమాలు ద్వారా సోషల్ మీడియాలో అసభ్యకరమైన పోస్టులు పెడుతున్న బీఆర్ఎస్ నాయకులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి కోరారు. గురువారం కెపిహెచ్బీ సిఐ రాజశేఖర్ రెడ్డిని ఆయన తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు కలిసి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా శేరి సతీష్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఫోటోలు మార్ఫింగ్ చేసి వివిధ సోషల్ మాధ్యమాలు ద్వారా సోషల్ మీడియాలో అసభ్యకరమైన పోస్టులు పెడుతున్న కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే వివేక్ అనుచరుడు చాంద్ పాషా అనే వ్యక్తి మీద చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సాధు ప్రతాపరెడ్డి, బి. సంజీవ్ రావు, తూము వినయ్ కుమార్, ఓబీసీ సెల్ చైర్మన్ మేకల మైకల, దేవ సాయం రవి, కొమ్ము బాబురావు, రాజు ముదిరాజ్, పిడికిలి గోపాల్ చౌదరి, గిరినాయుడు, బచ్చుమల్లి, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### కూకట్‌పల్లి నియోజకవర్గం

# ఐయన్‌టియుసి అధ్యక్షులుగా కర్క నాగరాజు

■ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్



**కూకట్‌పల్లి, మార్చి 06, (నవభూమి ప్రతినిధి) :** కూకట్ పల్లి నియోజకవర్గం ఐ. యన్.టి.యు.సి అధ్యక్షులు గా మూసాపేట్ ప్రాంతానికి చెందిన కర్క నాగరాజు నియమితులయ్యారు. ఈ నియామక పత్రాన్ని గురువారం కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ కర్క నాగరాజు కి అందజేశారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ నియోజకవర్గం లో కార్మికుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని అన్నారు. కార్మికులకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు. పి.జె.ఆర్ ను ఆదర్శంగా తీసుకుని ముందుకు వెళ్తున్న యువ కార్మిక నాయకులు కర్కనాగరాజు కి పార్టీ తరపున, నా తరపున సహాయ సహకారాలు అందిస్తానన్నారు. కర్క నాగరాజు మాట్లాడుతూ నా పై నమ్మకం తో ఐ.యన్.టీ.యు.సి కూకట్ పల్లి నియోజకవర్గం అధ్యక్షులు గా నియమించిన బండి రమేష్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు. నియోజకవర్గం లో కార్మికుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికై తన వంతు కృషి చేస్తానని తెలిపారు.నియోజకవర్గం లో ఐ.యన్.టి.యు.సి ని బలోపేతం చేస్తూ అందరి సహకారం తో ప్రభుత్వ పథకాలను ప్రజలకు, కార్మికులకు అందే విధంగా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమం లో మాజీ వైస్ చైర్మన్ లక్ష్మయ్య, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కర్క పెంటయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ పుష్పరెడ్డి,వైస్ చైర్మన్ ప్రకాష్, మాదిరెడ్డి యుగేందర్ రెడ్డి,సుధాకర్ రెడ్డి,అనిల్, అరుణ్ కుమార్, అజాజ్, బాలరాజు, హమీద్, అశోక్, హెచ్.ఏ.ఎల్ యూనియన్ నాయకులు సిబ్గ తుల్లాహ్, శ్రీకాంత్, వెంకటపతి,అబ్దుల్ షకూర్, కృష్ణా, నాగార్జున, బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా 'లోటస్ థింక్ రూమ్ డే'







**దిల్‌సుఖ్‌నగర్-నవభూమిబ్యూరో**

లోటస్ లాప్ పబ్లిక్ స్కూల్, దిల్‌సుఖ్‌నగర్ బ్రాంచ్ ఇటీవల "లోటస్ థింక్ రూమ్ డే"ను ఘనంగా నిర్వహించింది. ఈ ప్రత్యేక కార్యక్రమం విద్యార్థుల ప్రతిభను ప్రదర్శించడంలో, వారి ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంలో, సృజనాత్మకతను ప్రోత్సహించడం లో కీలక పాత్ర పోషించింది.

**కార్యక్రమ ముఖ్యాంశాలు:**

**ప్రీ-ప్రైమరీ 1 (PPI) సాధనలు:** విద్యార్థులు కథలను ప్రవాహంగా చదవడం, **CVC** పదాలను చదవడం ద్వారా తమ విద్యా పురోగతిని చూపించారు. గణిత ప్రదర్శనల్లో 1 నుండి 100 వరకు సంఖ్యలను గుర్తించడం, 100 నుండి 1 వరకు తిరిగి లెక్కించడం, సంఖ్యా పేర్లపై చర్చించడం ఉన్నాయి. అవి ఆరోగ్యకరమైన మరియు జంక్ ఫుడ్‌ల మధ్య తేడాలను వివరించి, పండ్లు కూరగాయలపై చర్చించారు.









**ప్రీ-ప్రైమరీ 2 (PG-2) ప్రదర్శనలు:** చిన్నారులు జాతీయ చిహ్నాలపై తమ భాషా నైపుణ్యాలను ప్రదర్శించారు. జాతీయ ప్రాణి (పులి), జాతీయ వృక్షం, జాతీయ పుష్పం, నది వంటి వేషధారణలో, ఈ పిల్లలు సంఖ్యలు మరియు ఆకారాలపై కూడా ప్రదర్శనలు ఇచ్చి, తల్లిదండ్రులను ఆకట్టుకున్నారు.

**గ్రేడ్ III ప్రాజెక్టులు:** విద్యార్థులు తమ ప్రాజెక్టులను వాస్తవ జీవిత పరిస్థితులతో అనుసంధానించారు:

**సామాజిక అధ్యయనం:** ఋతువుల ప్రాముఖ్యత మరియు పర్యావరణ పరిరక్షణపై దృష్టి సారించారు, కాలుష్యాన్ని తగ్గించడం మరియు వృక్షారోపణను ప్రోత్సహించడం అవసరమని నొక్కి చెప్పారు.

**ఆంగ్లం:** హెలెన్ కెల్లర్ ప్రేరణాత్మక కథను హైలైట్ చేసి, పట్టుదల ఉపాధ్యాయుల పాత్రను వివరించారు.

**గణిత శాస్త్రం:** తల్లిదండ్రులతో ఇంటరాక్టివ్ మల్టిప్లికేషన్ మరియు డివిజన్ గేమ్స్ నిర్వహించారు.

**విజ్ఞానం:** ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్ల ప్రాముఖ్యతను చర్చించారు.కార్యక్రమం చివరలో, పాఠశాల చైర్‌పర్సన్ డాక్టర్ కోమటి రెడ్డి గోపాల్ రెడ్డి విద్యార్థులను అభినందించి, ఇలాంటి కార్యక్రమాలు విద్యా అభ్యాసం, ఆత్మవిశ్వాసం, టీమ్‌వర్క్ మరియు సృజనాత్మకతను పెంపొందించడంలో కీలకమని అన్నారు.







## బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా గవ్వల

**హైదరాబాద్-నవభూమిబ్యూరో:** బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడుగా గవ్వల భరత్‌కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆయనకు ఎంపీ ఆర్.కృష్ణయ్య నియామకపత్రం అందజేశారు. గురువారం హైదరాబాద్‌లోని బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో బీసీ సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ, ఏపీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఎస్.మారేష్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ.. ఎమ్మెల్సీ ఫలితాలే 2028 ఎన్నికల్లో పునరావృతమవుతాయని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ గడ్డపై ఎగిరేది కమలం జెండాయేనని, బీసీ ముఖ్యమంత్రి అయి తీరుతాడని అన్నారు. . విద్య, ఉద్యోగ రంగాల్లో కొంత విజయం సాధించామని, రాజ్యాధికారాన్ని సాధించడమే లక్ష్యంగా బీసీలు ఉద్యమాన్ని మరింత ఉధృతం చేయాలని కోరారు. నూతన అధ్యక్షుడుగా నియమితులైన గవ్వల భరత్‌కుమార్



మాట్లాడుతూ.. బీసీలలో 139 కులాలను కలుపుకుని కమిటీలను ఏర్పాటు చేస్తామని చెప్పారు.

## భారీగా ఐఏఎస్, ఐపీఎస్‌ల బదిలీలు!?

**హైదరాబాద్-నవభూమి:** రాష్ట్రంలో ఐఏఎస్, ఐపీఎస్, ఐఎఫఎస్ అధికారుల బదిలీలకు రంగం సిద్ధమైంది. భారీ స్థాయిలో అఖిల భారత సర్వీసుల అధికారులకు స్థానభ్రంశం కలగనుంది. 'ఓ ఎస్పీ పోస్టింగ్ రాగానే దుకాణం మొదలుపెట్టారు. మరో ఐపీఎస్ శిక్షణ పూర్తి కాగానే యూనిఫాం వేసుకుని పంచాయితీలు ప్రారంభించారు. ఎస్పీలు, కలెక్టర్లు ఏసీ గదులు వదిలి జనంలోకి రావడం లేదు. ఉన్నతాధికారులు మారాలి. జనంలోకి వెళ్లాలి. పనితీరు మార్చుకోవాలి' అని ఇటీవల సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో అఖిల భారత సర్వీసుల అధికారులను పెద్ద ఎత్తున బదిలీ చేసేందుకు సర్కారు సన్నద్ధమవుతోంది. ఐఏఎస్, ఐపీఎసతో పాటు ఐఎఫఎస్ అధికారులనూ బదిలీ చేయనున్నట్లు సమాచారం. అధికారుల పనితీరు ఆధారంగా బదిలీలు, పోస్టింగ్‌లు ఉంటాయని తెలుస్తోంది. బదిలీల దస్త్రం ముఖ్యమంత్రికి వద్దకు చేరినట్లు సమాచారం.

పోలీస్ ఉన్నతాధికారుల పనితీరు ఆధారంగా బదిలీలకు రంగం సిద్ధమైనట్లు తెలిసింది. రాష్ట్రంలో పలువురు ఐపీఎస్ అధికారుల పనితీరుపై నిఘా వర్గాల నుంచి సీఎం రేవంత్‌రెడ్డికి అందిన సమాచారం ప్రకారం అనూహ్య మార్పులు జరిగే అవకాశం ఉన్నట్లు సమాచారం. ఇద్దరు కమిషనర్లు, పలు జిల్లాల ఎస్పీలు, హైదరాబాద్, రాచకొండ, సైబరాబాద్ కమిషనరేట్‌లోని పలువురు డీసీపీలను బదిలీ చేయనున్నారని తెలుస్తోంది.